Regd No.HSE/49

# తెలంగాణ జిల్లా రాజపత్రము
# TELANGANA DISTRICT GAZETTE
## విశేష పత్రము
## EXTRAORDINARY
## అధికారిక ప్రకటన
## PUBLISHED BY AUTHORITY

గెజిట్ నెం. ఎం.ఎం.డి.30 | మేడ్చల్ - మల్కాజిగిరి | ఆగష్టు 2, గురువారం 2018

ఫైల్ నెం. జి2/2322/2018

తేది: 02-08-2018

### ఫారం - సి
### (చట్టంలోని సెక్షన్ 11 క్రింద 10ఎ మినహాయింపు అనుసరించి)
### (రూల్ 6/12 చూడండి)
### తెలంగాణ ప్రభుత్వము
### రెవెన్యూ (భూసేకరణ) శాఖ
### కలెక్టర్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా.

తెలంగాణ ప్రభుత్వం/కలెక్టర్, మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా. సర్వీసు రిజర్వాయర్లు ఇన్‌లెట్ మరియు అవుట్‌లెట్ మెయిన్స్ మరియు పంపిణీ నెట్‌వర్క్ ప్యాకేజీలు కలిగి కాంట్రాక్టు యొక్క హైబ్రీడ్ యాన్యూటీ మోడ్ క్రింద హైదరాబాద్ సిటీ యొక్క త్రాగునీటి అవసరాల కొరకు గోదావరి నది వనరు క్రింద అనుబంధ కాంపోనెంట్స్‌తో కేశవపురం వద్ద ప్రజోపయోగం కొరకు అనగా 10 టిఎంసి రా వాటర్ స్టోరేజ్ రిజర్వాయర్ యొక్క నిర్మాణం కొరకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట మండలం, బొమ్మరాస్‌పేట గ్రామంలో మొత్తం ఎకరాలు 185-12 గుంటలు భూమి అవసరమై ఉన్నదని భావిస్తున్నారు.

సేకరణ కొరకు ప్రతిపాదించబడి, బొమ్మరాస్‌పేట గ్రామం, శామీర్‌పేట మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో పైన తెల్పిన సదరు ప్రాజెక్టు కొరకు తెలిపిన ప్రామాణిక కొలతలతో భూమి విస్తీర్ణం కొంచెం హెచ్చుతగ్గులతో ఎకరాలు 185-12 గుంటలు యొక్క వివరాలు దిగువ ఇవ్వబడినవి.

## షెడ్యూలు

జిల్లా : మేడ్చల్-మల్కాజ్‌గిరి మండలము : శామీర్‌పేట గ్రామము : బొమ్మరాస్ పేట

| సర్వే నెంబర్ | రకం | | విస్తీర్ణం ఎకరాలు | ప్రయోజనం గల వ్యక్తుల పేరు మరియు చిరునామా | సరిహద్దులు | | | | చెట్లు | | నిర్మాణములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | ట్రైటిల్ | భూమి | | | ఉ | ద | తూ | ప | రకం | సంఖ్య | రకం | ప్లింత్ విస్తీర్ణం |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| 171 | మెట్ట | దేవాలయ భూములు | 6-12 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 163 | 176, 178 &179 | 161, 172 | 161, 170, 167 & 168 | - | - | - | - |
| 174 | మెట్ట | దేవాలయ భూములు | 13-08 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 173 | 175 | వి.బి. పొన్నల | 176 | మర్రి<br>తాటి | 03<br>02 | సంపు, బోరు బావులు (2) ఇనుప తీగ ఫెన్సింగ్ & ఇనుప గేట్ | - |
| 175 | మెట్ట | దేవాలయ భూములు | 11-14 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 117 | 307 | వి.బి. పొన్నల | 176 | వేప<br>నిమ్మ<br>మర్రి | 30<br>04<br>01 | రేకుల షెడ్ (1) సంపు, బోరు బావులు(2) పైపు లైన్, ఇనుప తీగ ఫెన్సింగ్ | - |
| 176 | మెట్ట | దేవాలయ భూములు | 20-00 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 171, 172 | 305 | 174, 175 | 177, 178 | వేప<br>తాటి<br>కొబ్బరి<br>టేకు | 20<br>01<br>02<br>01 | ఎసిసి భవనము (1), ఎసిసి షెడ్ (1) బోరు బావులు(4) డ్రిప్, పందిర్లు, పైప్ లైన్ ఇనుపతీగ ఫెన్సింగ్ & ఇనుపగేటు | - |
| 301 | మెట్ట | దేవాలయ భూములు | 15-28 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 197 | 278 | 302 | తరి భూములు | వేప | 4 | సంపు రేకుల షెడ్ (1), బోరు బావులు (2) డ్రిప్, పైప్ లైన్ ఇనుపతీగ ఫెన్సింగ్ & ఇనుపగేటు | - |
| 302 | మెట్ట | దేవాలయ భూములు | 7-02 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 303 | 278 | రోడ్డు | 301 | - | - | ఎసిసి రూమ్(1) సంపు బోరు బావులు (2) ఇనుపతీగ ఫెన్సింగ్ | - |
| 307 | మెట్ట | దేవాలయ భూములు | 14-09 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 175 | రోడ్డు | విబి పొన్నల | 303, 305 & 306 | మునగ & జామ తోట | - | బోరు బావులు (3) | - |
| 308 | మెట్ట | దేవాలయ భూములు | 17-17 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | రోడ్డు | 309 | విబి పొన్నల | 3132 | అర్బన్ ఫారెస్ట్ | - | ఆర్‌సిసి భవనము | 1000 చ.అడుగులు |
| 309 | మెట్ట | దేవాలయ భూములు | 10-09 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 308 | 310 | విబి పొన్నల | 311 | అర్బన్ ఫారెస్ట్ | - | - | - |
| 310 | మెట్ట | దేవాలయ భూములు | 15-03 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 309 | 320,321 & 322 | విబి పొన్నల | 311 | అర్బన్ ఫారెస్ట్ | - | - | - |

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 312 | మెట్ట | దేవాలయ భూములు | 17-01 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | రోడ్డు | 311 | 308 | 313 | అర్బన్ ఫారెస్ట్ | - | - | - |
| 318 | మెట్ట | దేవాలయ భూములు | 10-30 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 319& 320 | 317 | 322 | 316 | అర్బన్ ఫారెస్ట్ | - | - | - |
| 320 | మెట్ట | దేవాలయ భూములు | 19-22 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 310 & 311 | 318& 319 | 321 | 313& 314 | అర్బన్ ఫారెస్ట్ | - | - | - |
| 321 | మెట్ట | దేవాలయ భూములు | 7-17 | శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం, బొమ్మరాస్‌పేట | 322 | 322 | 322 | 320 | అర్బన్ ఫారెస్ట్ | - | - | - |
| | | మొత్తం | 185-12 | | | | | | | | | |

ఇట్టి ప్రకటన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం.21/2017) ద్వారా సవరించబడిన భూ సేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టం 30/2013), సెక్షన్ 11(1) నిబంధనల ప్రకారం సంబంధిత భూ యజమానులకు నోటిఫికేషన్ జారీ చేయనైనది.

భూమి యొక్క ప్లాన్ జిల్లా కలెక్టర్, మేడ్చల్-మల్కాజిగిరి/ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ (పరిశ్రమలు) హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కలెక్టరేట్ కాంప్లెక్స్, ఓఆర్ఆర్ జంక్షన్, కీసర వారి కార్యాలయములో ఉంచనైనది. ఏదైనా పని దినములలో కార్యాలయ వేళలో తనిఖీ చేసుకొనవచ్చును. తెలంగాణ ప్రభుత్వము/ కలెక్టర్ కమ్ సంబంధిత ప్రభుత్వం ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ (పరిశ్రమలు) హైదరాబాద్, మేడ్చల్-మాల్కాజిగిరి జిల్లా వారిని మరియు వారి సిబ్బందిని సదరు చట్టం యొక్క సెక్షన్-12లో ఏర్పాటు చేసిన మరియు నిర్దేశించిన విధముగా పైన తెలిపిన భూములలో ఏదైనా ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు సబ్‌సాయిల్ త్రవ్వుట లేదా బోరుబావి వేయుట మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద భూసేకరణకు ప్రతిపాదించబడిన భూమి విషయములో కలెక్టర్ గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రకటన ప్రచురణ తేది నుండి ఆ ప్రకటనలో ఉదహరించబడిన భూములకు సంబంధించి ఎవరు ఎటువంటి కొనుగోలు/ అమ్మకాలు మొదలగునవి లేదా తాకట్లకు మొదలగు చర్యలు చేపట్టరాదు.

భూసేకరణ విషయములో సంబంధించిన ఏదైనా అభ్యంతరాలు ఉన్న యెడల నష్టపరిహారం యొక్క సంప్రదింపుల ద్వారా పరిష్కారం కొరకు జిల్లా కలెక్టర్/ అదీకృత అధికారి సమక్షంలో చట్టంలోని సెక్షన్-15 క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా ఇట్టి ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై) దినములలోపల ఆసక్తిగల వ్యక్తులు వారి అభ్యంతరములు తెలియజేయవల్సియున్నది.

డా॥ ఎం.వి. రెడ్డి, ఐ.ఎ.ఎస్.,
కలెక్టర్
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా.

Published By District Collector Medchal-Malkajgiri District on behalf of Commissioner
Govt. Central Press, Chanchal Guda, and Printed at M/s. INNOVATORY IMPRESSIONS, Offset Printers & Publishers, Khairatabad, Hyderabad - 4.